రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ధాన్యాన్ని ఎఫ్‌సిఐకు వెంటనే డెలివరీ చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న రబీ,ఖరీఫ్ సీజన్ కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వెంటనే పౌర సరఫరాల కార్పొరేషన్ ఎఫ్‌సిఐకు వెంటనే డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ మరియు ఎఫ్‌సిఐలకు కేటాయించిన ప్రకారం డెలివరీ చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, డిటీలు ప్రతి రోజు మిల్లులను సందర్శించి ప్రతి మిల్లరు మిల్లింగ్ సామర్థ్యం ప్రకారం సిఎంఆర్ (కాస్టమ్ మిల్లింగ్ రైస్ ) డెలివరీ అయ్యేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫర శాఖ అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, డిప్యూటీ తహసీల్దారులు, రైస్ మిల్లర్ ప్రెసిడెంట్ బాలేశ్వర్ గుప్తా, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల సేవలు అమోఘం

-చైర్‌పర్సన్ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి - హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు



సమావేశంలో వివరాలు తెలుసుకుంటున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ స్థాయి సంఘ్ ఛైర్‌పర్సన్ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, అధికారులు

**షాద్‌నగర్, జులై 15, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పిన ప్రతి పనిని అంగన్ వాడీ కేంద్రాలు ఘనంగా నిర్వహిస్తున్నాయని, వారి సేవలు అమోఘమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ స్థాయి సంఘం ఛైర్ పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి కొనియాడారు. శనివారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్త్రీ శివు సంక్షేమ శాఖ వారి కార్యక్రమాలపై, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం వారి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల సేవను ఆమె అభినందిస్తూ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ప్రశంసించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దిలీపన, డీడబ్ల్యుఓ పద్మజ, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, జిల్లా సీడీపీఓ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన అదనపు కలెక్టర్



మంత్రిని కలిసిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 15, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమాసింగ్ శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాఖపరమైన విషయాలపై చ ర్చించారు. అనంతరం మంత్రి సబితాఇం ద్రారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ను స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 15, (ప్రభాతవార్త) :**
హరితహారంలో లక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలి, దశాద్ది సంపద వనాలు, హర్టికల్చర్ ప్లాంటేషన్ల పనులలో వేగం పెంచాలని శనివారం సచివాలయం నుంచి జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, డీపీఓలు, డీఆర్డీఓలతో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పంచాయతీ రాజ్ కమీషనర్ హనుమంతరావు, స్పెషల్ కమీషనర్ ప్రసాద్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలని, హరిత హరంలో లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని సూచించారు. దశాబ్ది సంపద వనాలు, హర్టికల్చర్ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలన్నారు. నిర్ణీత లక్ష్యాలను నిర్ణిత కాలంలో పూర్తి చేయాలని, ఇందుకు అధికారులు క్షేత్ర పర్యాటనలు చేసి కింది స్థాయి అధికారులు, ఉద్యోగులను వేగిర పరచాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 12వేల 769 గ్రామ పంచాయతీలలో 6544 గ్రామ పంచాయతీలకి భవనాలు ఉన్నాయనాన్నరు. మిగతా 6 వేల 225 గ్రామ పంచాయతీలలో నిధులు మంజూరు చేసి నూతనంగా నిర్మిస్తున్న 3622 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణపనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. హరిత హారంలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖకు 6.7 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా, ఇప్పటి వరకు 2.25 కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి తెలిపారు. మిగతా మొక్కలను కూడా త్వరగా నాటాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. అలాగే కొత్తగా వ్యవసాయ భూముల్లో దశాద్ది సంపద వనాలు ఏర్పాటు చేయాలని, హర్టికల్చర్ ప్లాంటేషన్ ను 50 వేల చోట్ల చేయాలని మనం లక్ష్యం నిర్దేశించుకున్నాం అని వాటిని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ... హరిత హారంలో జిల్లాకు ఈ సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాకు మంజూరైన 219 గ్రామపంచాయతీ భవనాలను నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాల పురోగతి, పారి శుధ్యం, హరితహారం తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు ,డిపిఓలు, డిఆర్డిఓలతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించా రు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు మంజూరైన 269 గ్రామపంచాయతీ భవనాలకు 157 గ్రామపం చాయతీ పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నాయన్నారు. ఇప్పటికి ఒక గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేసుకోవ డం జరిగిందని ఇంకా 111 గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు పనులను గ్రౌండింగ్ చేయవలసి ఉందని ఆయన తెలిపారు. హరి తహారం కింద మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వకం పనులు వివిధ దశలో ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య పనులు చేపట్టేందుకు వీలుగా అన్ని రకాల చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిపిఓ తరు ణ్ కుమార్, డిఆర్‌డిఓ కృష్ణన్‌లు, పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

**షాద్‌నగర్, జులై 15, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వవార్డులో కట్టమైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరియాదవ్ దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి చీరలు సమర్పించి వడీ బియ్యం పోశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ... కట్టమైసమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారు ఎంతో మహిమ గల అమ్మవారని, భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా నిత్యపూజలు అందుకుంటుందని అన్నారు. ఆ అమ్మవారి చల్లని చూపు షాద్‌నగర్ ప్రాంత ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారిని మనసారా వేడుకున్నామని అన్నారు. బోనాల పండుగ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించారు. వార్డులో పోతురాజుల ఆటపాటలు, తొట్టెల ఊరేగింపులతో మారుమ్రోగిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బిక్షపతి ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌ముదిరాజ్, సలహదారులు నడికూడా యాదగిరియాదవ్, అందె రాజు, సభ్యులు భీరయ్య, రోమియో రమేష్, తులసిరామ్, విప్పరి నరేష్, నర్సింలుయాదవ్, వంటల అలీ, మంగలి శ్రీను, గోపాల్, బాల్‌రాజ్‌గౌడ్, సిద్దుముదిరాజ్, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అమ్మవారి బోనాలతో ఊరేగింపు తరలి వస్తున్న మహిళలు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 15, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన స్థాయి సంఘ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి, విద్య మరియు వైద్యం, ప్రణాళిక, పనులు స్థాయి సంఘాలకు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఆరోగ్య మహిళా పథకం ద్వార 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆరోగ్యం చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖచ్చితంగా వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతం ఎందుకు తగ్గిందని విద్యాశాఖ అధికారులను అడిగారు. గ్రామాలలో తడి చెత్త పొడి చెత్తలను వేర్వేరు చేసి ఎరువు తయారు చేయాలని కోరారు. హరితహారానికి సరిపడే మొక్కలు ఉన్నాయా? అని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను అడిగారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు చొప్పున ఇవ్వడానికి అవెన్యూ ప్లాంటేషన్ చేయడానికి అన్ని మొక్కలు రేడీగా ఉన్నాయని గ్రామీణ అభివృద్ధి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గృహాలక్ష్మీ పథకం కింద ఖాళీ స్థలం ఉన్న వారికి సొంత ఇల్లు కట్టుకునేలా మూడు లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తున్నది అని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీలు వెంకటరాంరెడ్డి, జంగమ్మ, మహిపాల్, దశరథ్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీఖాన్, ముజీబ్ ఉర్ రహ్మాన్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్థాయి సంఘ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్పీ ఛైర్మన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి

## తాండూరులో భారీ చోరీ .!

- శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల .!
- రూ. 28లక్షల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



ఇంట్లో చిందరవదందరగా పడిఉన్న వస్తువులు.

**తాండూరు, జులై 15, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో భారీ చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి దుండగులు ఇళ్లను గుల్ల చేసి పెట్టారు. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం కొడంగల్ రోడ్డు మార్గంలోని రైల్వేబ్రిడ్జి సమీపంలో ఉన్న ఆప్గారి మజీద్ పక్కన ఆర్టీఐ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహ్మద్ వాజీద్ నివాసముంటున్నారు. రెండు రోజుల క్రితం వాజీద్ అన్న కుమారుడు వివాహం ఉండటంతో ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. అయితే, ఇటీవల తన ప్లాట్ అమ్మగా వచ్చిన రూ. 26లక్షల నగదుతో పాటు తను దగ్గర ఉన్న మరో రూ. 2లక్షల నగదు బీరువాలో ఉంచాడు. పెళ్లి తతంగం ముగిసిన అనంతరం శుక్రవారం రాత్రి వాజీద్ తాండూరులోని తన ఇంటికి రావడంతో ఇంటి తాళం పగులగొట్టి ఉన్నట్లు కనిపించింది. అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా .. బీరువా తాళం పగలగొట్టి అందులోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. అంతేకాకుండా బీరువాలోని నగదు రూ. 28లక్షలు కూడా కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చోరీ జరిగిన సంఘటనపై ఆరాతీసి వివరాలు సేకరించారు. మరోవైపు బాధితుడు వాజీద్ బీరువాలో ఉన్న రూ. 28లక్షల నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపా రు. పెద్ద ఎత్తున నగదు చోరీకి గురికావడం పట్టణంలో తీవ్ర కలకలం రేపుతుంది.

## కలెక్టరేట్ వద్ద బొమ్మరాసిపేట్ రైతులు ధర్నాకు యత్నం

-అడ్డుక్కు పోలీసులు ..వాగ్వివాదం..ఉద్రిక్తత
-శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు రైతుల తరలింపు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నాకు రావటంతో అడ్డుకున్న పోలీసుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 15, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ వద్ద బొమ్మరాసిపేట్ గ్రామ బాధిత రైతులు ధర్నా చేయటానికి చేరుకోవటంతో వెంటనే పోలీసులు వారిని అడ్డుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వాహనాల్లో తరలించారు. శనివారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద రైతులకు, మహిళలకు పోలీసుల మధ్య చాల సేపు వాగ్వివాదాలు, తోపులాట జరిగి ఎట్టకేలకు పోలీసులు రైతులు ధర్నా చేయకుండ ముందస్తుగ భారీగ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి రైతులను అడ్డుకున్నారు. వచ్చిన వారిని వచ్చిన వారిని వెను వెంటనే అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఓ గంట పాటు కలెక్టరేట్ వద్ద టెన్షన్ టెన్షన్ నెలకొంది.

**..రైతులకు అండగ ఉంటా : మంత్రి మల్లారెడ్డి**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి బొమ్మరాసిపేట్ రైతుల విషయంపై మాట్లాడుతూ బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు ఏళ్లతరబడిగా భూములను సాగుచేసుకుంటు జీవనం గడుపుతున్నారని, వారికి కోసం అవసరమైన ధర్నాలో కూడ కూర్చుంటానని మంత్రి అన్నారు. బొమ్మరాసిపేట్ గ్రామరైతులకు న్యాయం చేయాల్సి ఉందని అన్నారు. బొమ్మరాసిపేట్ రైతులను అరెస్ట్ చేసినట్లు తెలిసిందని వెంటనే విడుదల చేయాలని పోలీసులకు మంత్రి సూచించారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు.

**..భూముల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు..**

..బొమ్మరాసిపేట్ రైతుల విషయంపై జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి బాధిత రైతుల నుంచి కొందరితో, మండల తహసీల్దార్ సత్యనారాయణ, కలెక్టరేట్ సూపరిండెంట్ భూపాల్, సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు, ఈ సమస్యను పరిష్కరించటానికి ఓ అధికారికంగ కమిటీని వేయాలని నిర్ణయించినట్లు, దీనిలో అధికారులతో పాటు ఇరు వర్గాల నుంచి రైతుల నుంచి ఒకొక్కరిని కమిటీలో ఉండేలా చూడాలని బాధిత రైతులు సూచించినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిరయం తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపినట్లు బాధిత రైతులు డాక్టర్ రామయ్య, రమణారెడ్డి, మరి కొందరు రైతులు పేర్కొన్నారు. ఇక కమిటీ చర్యల వరకు స్లాట్స్ బుకింగ్, పట్టాదారుపాసుబుక్ జారీ వాటిని నిలిపి వేయాలని అధికారులకు సూచించినట్లు వారు తెలిపారు. అభ్యంతరాలు ఉన్నందున ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులకు చెప్పినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. తమకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, 50ఏళ్ల నుంచి భూములు సాగుచేసుకుంటున్నామని, కొందరు వచ్చి తమ భూములను కాజేయాలని చూస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



విలేకరులతో మాట్లాడుతున్న రైతుల దృశ్యం

## ఉపాధిహామీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి



ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద జరిగిన ప్రజావేదిక సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్న డిఆర్‌డిఓ పద్మజారాణి

**ఘట్‌కేసర్, జులై 15, ప్రభాతవార్త:**
గ్రామీణ ఉపాధిహామీ పథకం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మేడ్చల్ డిఆర్‌డిఓ పద్మజారాణి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 4వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్‌డిఓ గ్రామాల వారిగా సమీక్ష జరిపి పథకం నిర్వహణపై ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మొక్కల నాటి సంరక్షణ చర్యలు, జాబ్‌కార్డులు, కూలీలకు అందిస్తున్న డబ్బులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి విచారణ జరిపారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఇటీవల గ్రామాల్లో జరిగిన పనులపై సర్వే జరిపి సామాజిక తనిఖీ కార్యక్రమంలో వెల్లడించగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రూ. 2.93 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. డంపింగ్‌యార్డులు, స్మశానవాటికలు, పల్లెప్రకృతి వనాలు, నర్సరీలకు కేంద్రప్రభుత్వం నుంచి నిధులు కేటాయించారని తెలిపారు. గతంలో కూలీలకు రోజుకు వంద రుపాయల కూలీ ఇచ్చేవారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూ. 272లకు పెంచిందన్నారు. ఉపాధి హామీ కూలీలతో గ్రామాల్లో పచ్చధనం పెం, పొందించారని రాష్ట్రాలకు కేంద్రం నుంచి అవార్డులు దక్కాయని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న మొక్కల నాటడం, పెంపకం, సంరక్షణ చర్యలను ఎప్పటికప్పుడు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిటిసి గట్టగల్ల రవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌సహాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి బదిలీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 15, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి బదిలీ అయ్యారు. అయితే శనివారం కలెక్టరేట్ నుంచి బదిలీ నేపథ్యంలో ఆయన రిలీవ్ కానున్నట్లు ఆయన వివరించారు. పోస్టింగ్ రానందున హెడ్ ఆఫీస్‌కు వెళ్లటం జరుగుతుందని ఆయన వివరించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్ పదోన్నతి పొంది బదిలీపై విచ్చేస్తున్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం



ఘట్‌కేసర్‌లో వీరబ్రహ్మేం ద్రస్వామి కళ్యాణం అనంతరం స్వామికి పూజలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జులై 15, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో శనివారం శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఎదులాబాద్ రోడ్డులోని ఆలయ ఆవరణలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామి కళ్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య నిర్వహించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కళ్యాణం అనంతరం స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు ఆయనకు ఆశ్వీరచనం అందించగా విశ్వకర్మ సంఘం నాయకులు సన్మానం చేశారు. ఈసందర్భంగా నిర్వహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు పవన్‌కుమార్‌చారీ, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, కడుపొల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, కోఆప్షన్‌సభ్యులు ఎస్.కె. శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ వార్డుసభ్యురాలు దేవరకొండ పద్మ, కీసరగుట్ట డైరెక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, విశ్వకర్మ సంఘం నాయకులు గుండోజు కృష్ణమాచారీ, బాబుచారీ, రాజాచారీ, నరసింహ్మాచారీ, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, బర్ల హరిశంకర్, బొక్క కృష్ణారెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, సత్యనారాయణ, వెంకట్‌రావు, ఎండి. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**వికారాబాద్, జులై 15, ప్రభాతవార్త:** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పట్టన సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. నవాబుపేట మండలం మమ్మధాన్‌పల్లి గ్రామానికి చెందిన మాణిక్యం (22), గుడుపల్లి గ్రామానికి చెందిన అతని స్నేహితుడైన అజయ్ లు శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో మోటార్ సైకిల్ (టీఎస్ 34 ఎఫ్ 0672) పై వికారాబాద్ వైపు వెళ్తుండగా, కొత్తగాడి గ్రామ సమీపంలోని బంగారు మైసమ్మ గుడి వద్దకు రాగానే ఎదురుగా బైక్ పై వస్తున్న అనంతగిరిపల్లికి చెందిన చాకలి పాండు (36) పల్సర్ బైక్ పై అతివేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మాణిక్యం మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో మాణిక్యంతో పాటు అజయ్‌కు, పల్సర్ బైక్ పై ఉన్న పాండు కు బలమైన గాయాలు అయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మాణిక్యం మృతిచెందగా. పాండును హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రస్తుతం అజయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల శవాలకు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతుల బంధువులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ శ్రీను తెలిపారు.

## విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేత



ఘట్‌కేసర్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో బస్ పాస్‌లు అందజేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, జేసీఎస్ఎస్ సభ్యులు

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం 200 మంది విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు-మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆదేశాలతో ఆయన సమక్షంలో జేసీఎస్ఎస్ సభ్యులు మామిండ్ల మల్లేశ్‌యాదవ్, మామిండ్ల రమేశ్‌యాదవ్‌లు విద్యార్థినుల బస్‌పాస్‌లకు సంబంధించిన సర్వీస్ చార్జీలను ఆర్టీసీకి చెల్లించి బస్‌పాసులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనిత, టీచర్లు రమాదేవి, సునీత, ఉమ, కాలనీ బస్ అధికారి ఆర్.రాంచందర్, బసవయ్య, శ్రీనివాస్, నాగరాజు, సమ్మయ్య, జేసీఎస్ఎస్ సభ్యులు మానుక కుమార్, మహ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్, గాజుల వీరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాసశివరాత్రి, శనిత్రయోదశిలో భక్తుల పూజలు



ఎదులాబాద్‌లోని భ్రమరాంబమల్లికార్జునస్వామి ఆలయంలో మాసశివరాత్రి పూజలు నిర్వహిస్తున్న చెన న్నప్ప, భక్తులు

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాసశివరాత్రి, శనిత్రయోదశి కావడంతో ఆలయ ధర్మకర్త కంట్లం చెన్నప్ప ఆధ్వర్యంలో నవగ్రహ పూజ, హోమం, మల్లికార్జునస్వామికి అభిషేకం ఘనంగా జరిపారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకొని మాస శివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల మాస శివరాత్రి రోజున ఆలయంలో యజ్ఞం, రుద్రాభిషేకం నిర్వహిస్తామని ధర్మకర్త చెన్నప్ప తెలిపారు.

## రజకులకే కాంట్రాక్టు ఇవ్వాలి



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను కలిసిన తెలంగాణ రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజుగారి అంజనేయులు

**మేడ్చల్, జులై 15. ప్రభాతవార్త ః** ప్రభుత్వ రంగ సంస్థలల్లో రజకులకే బట్టలు పిండే కాంట్రాక్టు ఇవ్వాలని ప్రభుత్వం జీఓ జారీ చేసినందుకు గాను శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను తెలంగాణ రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజుగారి అంజనేయులు మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ జీఓతో రజకులకు వృత్తి పరంగా ఎంతో మేలు జరుగుతుందని, అదే విదంగా జీఓ విదివిదానాలు రజకులకు న్యాయం చేకూర్చే విదంగా ఉండాలని ఈ సదంర్భంగా వినోద్‌కుమార్‌ను కోరాడు.

## మహిళ మెడలో పుస్తెల తాడు చోరీ



పొద్దుటూరు గ్రామ గేటు వద్ద ధరణి బుచ్చమ్మ మెడలో పుస్తెల తాడు చోరీ

**శంకర్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త:** పొలానికి నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు తెంపుకుని ఒక గుర్తు తెలియని దొంగ పరారయ్యాడు. ఈ సంఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని పొద్దుటూరు గ్రామ గేటు వద్ద శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ చోరీకి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన ధరణి బుచ్చమ్మ (50) మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రొద్దుటూరు గ్రామ గేటు వద్ద ఉన్న తన పొలానికి నడుచుకుంటూ వెళుతుండగా పొలానికి కొద్ది దూరంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వెనుక నుంచి వచ్చి ఆమె మెడలో ఉన్న 31.2 తులాల బంగారు పుస్తెల తాడు లాక్కుని పారిపోయాడు. ఆ దొంగ బ్లూ, నల్లని టీ షర్టు ధరించి ఉన్నాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మోకిల ఇన్‌స్పెక్టర్ పి.నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో పడి గెదె మృతి

**కీసర, జులై15, ప్రభాతవార్తః** చెరువులో పడి గెదె మృతి చెందిన సంఘటన రాంపల్లిదాయర గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంగి మల్లేష్ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి గెదె గడ్డి కోసం మేసుకుంటూ పోయి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని చెరువులో దిగి మృతి చెందింది. రైతు గెదెను వేతుక్కుంటూ పోగా చెరువు దగ్గర చనిపోయి ఉండటంతో రైతు గెదెను రైతు బోరున విలపించాడు. అనంతరం పశువైద్యాధికారి విమల సర్పంచ్ గరుగుల ఆండాలుకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని రైతును ఓదార్చారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



చెరువులో పడి మృతి చెందిన గెదె

# చెరుకు రైతుల బకాయిల చెల్లింపునకు కృషి

### ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకును తోలిన రైతులకు కర్మాగారం బకాయి పడిన రూ. 12.5 కోట్లను త్వరలో యాజమాన్యం చెల్లించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బకాయిల చెల్లింపు కోసం యాజమాన్యంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపి బిబి పాటిల్, కేన్ కమీషనర్ తదితరులతో హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సమావేశం అయినట్లు, ఇప్పటి వరకు రైతులకు 2 కోట్ల 90 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించినట్లు, పక్షం రోజుల్లో రైతులకు బకాయి డబ్బులు చెల్లిస్తమని యాజమాన్యం హామి చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బకాయి డబ్బులు హామి మేరకు చెల్లించకుంటే కర్మాగారం ఆస్తులను ఆర్ఆర్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుని వేలం వేసి రైతులకు బకాయి డబ్బులను చెల్లించాల్సి వస్తుందని కర్మాగార యాజమాన్యానికి హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. కొంతరు రైతులను మాయమటాలు చెప్పి రెచ్చగొట్టే యత్నం చేస్తున్నారని విమర్శించారు. బకాయిలను మూడు పద్దతిలో చెల్లించేందుకు యామజాన్యం ఒప్పుకుందని ఎమ్మెల్యే భరసా చేశారు. ఈ మారు ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ చేసేందుకు ప్రభుత్వం తగు తీసుకుటుందని, కర్మాగారం క్రషింగ్ చేయలేని పరిస్థితిలో ఉంటే రైతులు ఇతర కర్మాగారాలకు తాము పండించిన చెరుకును ఇతర కర్మాగారాలకు తరలించేందుకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో లగు ఏర్పాట్లు చేస్తామని హామి చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మోహియోదినదన, యంజి రాములు, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, రాచయ్యస్వామి, మున్వార్ రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భిక్షాటన చేస్తున్న కార్మికులు

## గ్రామ పంచాయితీ కార్మికుల భిక్షాటన

**కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె శనివారంతో 10వ రోజుకు చేరింది. ఈ సందర్బంగా పంచాయతీ కార్మికులు ఇంటింటికీ తిరిగి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసీఫ్ మాట్లాడుతూ పది రోజులుగా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**



భిక్షాటన చేస్తున్న కార్మికులు

**పెద్దశంకరంపేట, జూలై 14 ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు శనివారం పెద్దశంకరంపేట పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. సమస్యలపై పంచాయితీ కార్మికులు రోజూ వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మండల పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షులు పల్లెబోయిన రాములు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దాసు, సురేందర్, చాకలి రాములు, సంగయ్య, మల్లేశం, సాయిలు, లచ్చమ్మ, సాయమ్మ ఉన్నారు.

## ప్రజాసమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే



కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి

**కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిద్ధిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ఆత్మ గౌరవ యాత్రలో భాగంగా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గోపాల్, వి. సత్యనారాయణ, కె.శ్రీనివాస్‌గౌడ్, ఎ.ప్రభాకర్‌గౌడ్, నాగరాజు యాదవ్, దాసారం నాగరాజు, మహేష్, వెంకటేష్, సత్యనారాయణ, బాలరాజ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులురాకుండా వైద్యులు అవగాహన కల్పించాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీతరవి అన్నారు. శనివారం మనోహరాబాద్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మందుల కొరత లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంల మనోహరాబాద్ సర్పంచి చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, డాక్టర్ జ్యోత్స్న, వైద్యాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**పెద్దశంకరంపేట, జూలై 15 ప్రభాతవార్త:** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వికాస్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని పీహెచ్‌సీలో నిర్వహించిన ఆరోగ్య సమితి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, పీహెచ్‌సీ సిబ్బంది రమణబాయి, సాయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులవృత్తులకు లక్ష రూపాయల చెక్కుల పంపిణీ

### - పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, బిసి జిల్లా అధికారి కేశురామ్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 15, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పంపిణీ చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బిసి కులవృత్తుల లబ్దిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. లక్ష రూపాయల చొప్పు 50మందికి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కులవృత్తుల వారిని ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు లక్ష రూపాయల పథకంను అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా బిసి అధికారి కేశురామ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాల్‌లో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

### -మరోకరికి తీవ్రగాయాలు

**యాచారం, జూలై15, ప్రభాతవార్త :** ద్విచక్రవాహానాన్ని ఎదురుగా క్రూజర్ వాహానం డీకోట్టడంతో ఒకరు అక్కడికి అక్కడే మృతిచెందగా మరో వ్యక్తి తీవ్రగాయాల పాలై అసుపత్రిలో చికిత్స పోందుతున్న సంఘటన యాచారం పోలీసుస్టేషన్ పరిదిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సిఐ సైదయ్య, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబుబ్‌నగర్‌కు చెందిన వడ్ల వీరబ్రహ్మం (45)హైదరబాద్ రామంతపురంలో నివాసం ఉంటున్నాడు. నల్గోండ జిల్లా మర్రిగుడ మండలం తీరుగండ్లపల్లి గ్రామానికి చెందిన శాల్వాచారి(40) ఇద్దరు కలిసి మాల్ నుండి ఒక మేకను దీ్వచక్రవాహానం పై తీసుక వేళ్ళుతున్నారు. మాల్ రాఘవేంద్ర హోటల్ వద్ద హైదరబాద్ వైపు నుండి వేగంగా వస్తున్న క్రూజర్ బైక్‌ను వేగంగా డీకోట్టడంతో ద్వీచక్రవాహానం పైన ఉన్న ఇద్దరు అక్కడపడిపోయారు. వేనక నుండి వస్తున్న లారి వారి పై వెళ్ళడంతో వీరబ్రహ్మం అక్కడికి అక్కడే మృతిచెంద గా శాల్వాచారి తీవ్రగాయాల పాలై పీపుల్స్ అసుపత్రిలో చికిత్స పోదుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసునామోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## టీచర్లు లేక ఇబ్బందులుపడుతున్న విద్యార్థులు

### ఎబివిపి నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జూలై 15 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలోని బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు సరిపడా టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ జిల్లా విద్యాధికారి స్పందించకపోవడం బాధాకరమని, ఈ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఉదయ్ సాయి, సుదీప్, వర్షిత్ పాల్గొన్నారు.

## 111వ రోజుకు చేరుకున్న రెవెన్యూ దీక్షలు

**రామాయంపేట, జూలై 15, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని చేస్తున్న నిరహార దీక్షలు నేటికి 111వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రామాయంపేటలో రెవెన్యూ డివిజన్ ఉద్యమం జరుగుతుందని, ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ బంధు, దళిత బందు ఆశ చూపి మి పార్టీలో ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను ఎలాగైతే చేర్చుకున్నారో అంతే శ్రద్ధతో రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇతర పార్టీల నాయకులను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడంకాదు, మీ పార్టీలోఉన్న నాయకులను ఇతరపార్టీలోకి పోకుండా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నా : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 15, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి తన స్వంత నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో మంత్రి శనివారం పర్యటించారు. గ్రామంలోని బస్తీల్లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకం ఆవిష్కరించారు. కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందు గ్రామంలోని మసీదు, గుడులు సందర్శించి వాటి అభివృద్ధికి తన స్వంత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో వై. అరుణ, స్థానిక ఎంపీటీసీ బొడ్డు వినోదనాగార్జున, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు బందారి శ్రీనివాస్ గౌడ్, మేకల నర్సింగ్‌రావు, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, బొడ్డు నాగార్జున, బొడిగే శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొర్రెములలో పాదయాత్ర చేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : మంత్రి మల్లారెడ్డి



గోధుమకుంటలో సీసీ రోడ్డు పనులకు ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి

**కీసర, జులై15, ప్రభాతవార్తః** మహిళలు అర్థికంగా ఎదగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోధుమకుంట, రాంపల్లిదాయర గ్రామాలలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ కార్పొరేషన్ సహకారంతో కుట్టు మిషన్ల పంపిణీ, రూపాయలు 13 లక్షలతో సీసీ రోడ్డపనులను ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలని వారికి అనుగుణంగా అండగా ఉంటానని అదే విదంగా గ్రామంలో తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు, మిగులు పనులు చేస్తానని చెప్పడం జరిగింది. ఎవరికైనా ఆరోగ్యం బాగా లేకపోతే మల్లారెడ్డి హస్పిటల్‌లో ఉచితంగా వైద్యం చేయాస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి, గరుగుల ఆండాలు మల్లేష్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి బాలాజీ, అభయ ఎన్జీఓ ఉష, ప్రెసిడెంట్ సుచిత్రరెడ్డి, సెక్రటరీ అలివేణి, జాయింట్ సెక్రటరీ భానుమతి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఇందిర, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ షకీలా, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌రాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథ గౌడ్, నాచారం పద్మ, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



భద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న సత్తయ్య, వెంకటేశ్, మల్లేశ్, వెంకటేశ్

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శనివారం పలువురు నాయకులు అధికార బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు- సహకార సంఘం మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, బిజెపి నాయకులు-రజకసంఘం అధ్యక్షులు నడిమింటి వెంకటేశ్, నాయకులు మల్లేశ్, వెంకటేశ్‌లు ఆయా పార్టీలకు గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్‌పార్టీ నేత-సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి సమక్షంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక భవనాలు, దేవాలయాలకు నిధులు కేటాయిస్తుండటంతో ఆకర్షితులై గులాబీ తీర్థం పుచ్చుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు చిలుగూరి మంకయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, ప్రధానకార్యదర్శి కొత్తన్‌పోన్ చిరంజీవి, మాజీ ఎంపిటిసి మంకం రవి, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటీ విద్యార్థినులకు సన్మానం



బాసర ఐఐటీకి ఎంపికైన విద్యార్థినులు నవ్య, సౌమ్యలను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం బాసర ఐఐటీకి ఎంపికైన ఇద్దరు విద్యార్థినులను ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సన్మానించారు. ఎదులాబాద్‌కు చెందిన నవ్య, సౌమ్యలు పదవతరగతి పరీక్షల్లో 9.8, 9.7 జీపీఏ మార్కులు సాధించి బాసర ఐఐటీలో స్థానం పొందారు. ఈసందర్భంగా జరిగిన విద్యార్థినిల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రమశిక్షణ, పట్టుదలతో పోటీపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈసందర్భంగా నవ్య, సౌమ్యలను శాలువాలతో సన్మానించి ఒక్కరికి రూ.5,000ల చొప్పున ఇద్దరికి పదివేలు నగదు బహుతి అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతీ, వార్డుసభ్యులు బెలే సురేశ్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను నిర్వహణ వ్యవస్థ వెబ్ అప్లికేషన్ ప్రాజెక్టు ప్రారంభం



గీతాంజలి కళాశాల విద్యార్థులతో సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్

**కీసర, జులై15, ప్రభాతవార్తః** రాంపల్లిదాయర గ్రామంలో ఆస్తి పన్ను నిర్వహణ వ్యవస్థ అప్లికేషన్ ప్రాజెక్టును గీతాంజలి కాలజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఉన్నత భారత అభియాన్ పథకం కింద గ్రామాభివృద్ధికి శనివారం ప్రారంభించడం జరిగింది. వర్క్ చేసిన ఎన్‌సిసి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌లను అందజేశారు. సర్పంచ్‌కి యుబిఏ పథకం కింద కంప్యూటర్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, హెచ్ఒడి లక్ష్మీ, డిఎన్ మధుసూధన్‌రావు, ఒడయ్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులు గత పదిరోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం గర్హనీయమని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి సూర్యం అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో 10వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సూర్యం కార్మికుల దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్మికుల సమ్మె న్యాయమైందని ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, ఫీఎఫ్, ప్రమాదభీమా కల్పించాలని, సమస్యలు తీర్చకుంటే సమ్మె మరింత ఉదృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపిడిఓ అరుణ, 11 గ్రామాల కార్యదర్శులకు కార్మికులతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటియు, ఎఐటియుసి జేఏసీ నాయకులు జయచంద్ర, సబిత, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి సూర్యం

## మానవ మనుగడకు నీరే ప్రాణాదారం

**-కొత్త బోరుమోటర్లను బిగించిన సర్పంచ్**



నందిగామ 7వ.వార్డులో మంచినిటి బోరుమోటరు ప్రారంభించిన సర్పంచ్

**నందిగామ జూలై15,ప్రభాతవార్త :**
మానవ మనుగడకు నీరే ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ నిటిని పొదుపుగా వాడాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నందిగామ మండల కేంద్రంలోని 7వ.వార్డులో నూతన బోరు మోటర్లను బిగించారు.బోనాల పండుగ నేపథ్యంలో కాలనీలో మంచినీటి బోరు మోటర్లను బిగించడం పట్ల కాలనీ వాసులు హార్షం వ్యక్తం చేశారు.బోనాల పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు చెన్నగల్ల కమలమ్మ,నాయకులు తుప్పుడు శ్యామయ్య,తప్పుడు నర్సింహ్మా,శివ్వగల్ల రమేష్,ఎర్రగారి కృష్ణ, ఎండి సలాం,షంషోద్దిన్ ,కోర్న గోపాల్,చెన్నగల్ల బాల్ రాజ్,కోర్న రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం

**-మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన విద్యాకమిటీ చైర్మన్**



హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యాకమిటీ చైర్మన్ జే.రాములు

**నందిగామ జూలై15,ప్రభాతవార్త :**
సర్కారు బడులలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక విలువలతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే సిఎం కెసిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని నందిగామ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు అన్నారు.శనివారం మండల కేంద్రమైన నందిగామలో ఉన్న హైస్కూల్‌లో జరిగిన పేరంట్స్ మీటింగ్ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగ్గా పెరంట్స్ మీటింగ్‌కు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఎవి. దీనిష్,విద్యాకమిటీ వైస్ చైర్మన్ భాగ్య,తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



సమ్మెలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి

**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :**
కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని లేకపోతే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెను ప్రారంభించి పది రోజులు అవుతున్న ప్రభుత్వం కనీసం చర్చలు కూడా చేయకపోవడం దుర్మారగ్మని మండిపడ్డారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలను కల్పించాలని కనీస వేతనాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యే జీతాలు పెంచుకుంటున్నారు కానీ రోజు 8గంటలు పని చేసి గ్రామాలను మండల కేంద్రాలను పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికుల జీతాలు మాత్రం పెంచకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉదృతంగా నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీకెఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య, మల్లేష్,గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రజాచైతన్య సమితి మండల అధ్యక్షుడిగా పరమేష్



రావుల పరమేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రజాచైతన్య సమితి షాబాద్ మండల అధ్యక్షునిగా నాగర్‌గూడ చెందిన రావుల పరమేష్‌కు తెలంగాణ ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు నియామకం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉమ్మడి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని తెలిపారు.రైతులను అభివృద్ధి చేసేది పోయి రుణమాఫీ 5 సంవత్సరాలు అయినప్పటికి ఇప్పటికి రుణమాఫీ చేయడం లేదన్నారు. ఈ ప్రజాచైతన్య తరపున రుణమాఫీ చేయకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామన్నారు. రైతులకు సబ్సిడీ ఎరువులు ఇవ్వాలని సబ్సిడీ విత్తనాలు కూడా ఇవ్వాలన్నారు. రైతు రాజ్యం కాబట్టి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతుబిడ్డ కష్టపడుతుండు కాబట్టి రైతులను ఆదుకోవాలని సబ్సిడీలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎర్ర నర్సింలు, శంకరయ్య, బలరాం, సత్తయ్య, శ్రీకాంత్, విజేందర్‌చారి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నజ్దిక్ సింగారంలో బుద్ద మహాధ్యాన పిరమిడ్ ప్రారంభోత్సవం

**యాచారం, జూలై 15 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో బ్రహ్మర్షి పితామహులు సుభాష్ పత్రిజి మార్గదర్శకత్వంలో నిర్మించిన బుద్ద మహా ధ్యాన పిరమిడ్‌ను శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానంతో మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ మారం శివప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.



ధ్యాన కేంద్రంలో స్వామిజి, ఎమ్మెల్యేలు

# సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు

**శంకర్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిల తండా, మోకిల గ్రామాల్లో గడప గడపకూ రత్నం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు బంధు, బీమా, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, జనవాడ వార్డు సభ్యుడు శివ, మోకిల మాజీ ఎంపిటిసి యాదయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ గుండేటి శ్రీనాథ్ గౌడ్, నాయకులు గోవింద్‌రెడ్డి, సింహం రాజు, శంకర్ నాయక్, రజనీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిల తండా, మోకిల గ్రామాల్లో గడప గడపకూ రత్నం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

# అవకాశాలను అందిపుచ్చుకొని... జీవితంలో స్థిరపడాలి

**- పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**
**- పాలమూరు, శ్రేయస్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా 2.0**
**- భారీగా తరలివచ్చిన కంపెనీలు, నిరుద్యోగులు**



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి.

**షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :**
ప్రస్తుత తరుణంలో నిరుద్యోగ యువతి యువకులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడే దిశగా ముందుకు సాగాలని పాలమూరు ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు సాగే మెగా జాబ్ మేళాను బుధవారం పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో పాలమూరు ట్రస్టు, శ్రేయస్ కన్సల్టెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు హాజరై నిరుద్యోగ యువతులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు జాబ్‌మేళా 2.0కు హాజరైన కొంత మంది నిరుద్యోగులతో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. సుమారు 5000 ఉద్యోగాలు లక్ష్యంగా జాబ్‌మేళాకు షాద్‌నగర్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న 100 కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. మొదటి రోజు అయిన శనివారం సుమారు 3000 వేల మంది నిరుద్యోగ యువతి యువకులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాను ఉద్దేశించి పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో నిలబడాలి అనుకున్న నిరుద్యోగులకు ఈ జాబ్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల పట్ల స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావు అనే ఒక అపోహ ఉందని, ఆ అపోహను ఎవరు నమ్మొద్దని, స్థానిక ఉద్యోగులతోనే ఏ పరిశ్రమ అయిన ప్రగతిని సాధిస్తుందని ఆయన నిరుద్యోగులకు సూచించారు. పదవ తరగతి నుంచి పీజీలు చేసిన నిరుద్యోగుల వరకు ప్రతి ఒక్కరికి ఇక్కడ ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని, వందలాది కంపెనీలు ఈ జాబ్‌మేళాకు రావడం జరిగిందని, నిరుద్యోగులు తమకు నచ్చిన కంపెనీలను ఎంచుకొని ఉద్యోగాలు సాధించుకోవాలని ఆయన సూచించారు. చదువుతో పాటు, ఇతర సాంకేతిక రంగాల్లో సహితం రాణించే నిరుద్యోగులకు మరిన్ని అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన జాబ్‌మేళాలో 632 మంది ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తమ పాలమూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 24 సేవా కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు అన్నిటిని స్వీకరించి మమ్ములను మరింత ప్రోత్సహిస్తున్నారని అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 25వ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆయన నిరుద్యోగ యువతకు ఆల్‌దీ బెస్ట్ చెప్పారు. అనంతరం పలువురు నాయకులు పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ప్రజలకు సేవా చేయాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, మోహాన్‌సింగ్, మాజీ వైస్ ఎంపీపీ పసుల నర్సింహా, లష్కర్‌నాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, శేఖర్‌అప్ప పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రచార కార్యనిర్వాహణ సభ్యులుగా అంగోతు వెంకటేష్

**యాచారం,జులై15,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే అంగోతు వెకంటేష్‌కు టిపిసిసి ప్రచార కార్యనిర్వాహాన సభ్యులుగా బాధ్యతలు అప్పగించడం పై యాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిదిలోని తక్కలపల్లితండా గ్రామపంచాయతికి చెందిన అంగోతు వెంకటేష్ అద్యాత్మికతోపాట్టి కాంగ్రెస్ పార్టిలో ముఖ్యులతో సత్‌సంబందాలు కలిగి ఉండి కాంగ్రెస్ పార్టి కార్యకలాపాలలో క్రీయాశీలిగా పనిచేస్తుంటారు.అయన పనితన్నాన్ని గుర్తించి టిపిసిసి ప్రచార కార్యనిర్వాహాన సభ్యులుగా బాద్యతలు అప్పగించడంతో ఇబ్రహింపట్నం నియోజకవర్గం యాచారం మండల కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు అర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టిలో బడుగు బలహినవార్గలకు సమగ్రవంతంగా అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు.కార్యనిర్వహానలో నిబదతతో పనిచేవారికి పదవులు అనేటివి అవే వస్తాయని నా పై నమ్మకం తో ఈ బాద్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టి పెద్దంలదరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో రాష్టంలో బడుగు బలహినవర్గాల అభివృద్ది జరగాలంటే కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావాలని కోరారు.కేంద్రంలో బిజెపి రాష్టంలో బీఅర్ఎస్ సంపన్నులకు కోమ్ముకాస్తు నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు.ఎస్‌సి,ఎస్‌టి,బిసి కార్పోరేషన్ నిదులన్ని దారి మళ్ళించడంతో బహుజనులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేసేవారని గుర్తుచేశారు.భారతీయ జనతపార్టి కేవలం సంపన్నులకు కోమ్ముకాస్తు దేశ సంపద కార్పోరేటర్లకు అప్పగిస్తున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత వం త్యాగాలకు ప్రతిరూపమని అన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలో తగిన గుపాఠం చేబుతారని హితవు పలికారు.కేంద్రంలో రాష్టంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టి సీనియర్‌లతో అంగోతు వెంకటేష్

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం

**-బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి**



రాయిలాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిని బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి

**మేడ్చల్, జులై 15. ప్రభాతవార్త ః**
గ్రామాల్లోని మౌళిక వసతుల కల్పనకు తమ వంతు వంతు కృషి చేస్తూ అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తున్నామని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తనయుడు, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, బండమాదారం గ్రామాల్లో పర్యటించిన ఆయన స్వంత డబ్బులు వెచ్చించి గ్రామ రోడ్లు, దేవాలయాల వద్ద సీసీ రోడ్లు వేయిస్తామని హామి ఇచ్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించాడు. అదే విదంగా బండమాదారం గ్రామంలోని పోచమ్మ ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తామని, అందుకు ముందస్తుగా శనివారం గ్రామస్తులకు రూ. 1 లక్ష విరాళాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో కనీస వసతుల కల్పనకు తమ వంతు బాధ్యతగా సిసి రోడ్లు, అంతర్గత మురికి కాలువల నిర్మాణంతో పాటు దేవాలయాల అభివృద్ధికి స్వంత నిదుల వెచ్చింది పనులు చేపడుతున్నామని తెలిపాడు. అందుకు గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులతో చర్చించి అవసరమగు పనులను గుర్తిస్తున్నామన్నాడు. తమ శక్తిమేర స్వంత డబ్బులతో పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపాడు. ప్రజల మేలు కోసం చేపడుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్‌లు నర్మదా గోపాల్‌రెడ్డి, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ పిఎసిఎస్ మాజి చైర్మన్ అంతిరెడ్డి, ఎంపిటిసి అనూప శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు విజయనందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, నర్సింహా, సాయికుమార్, స్థానిక నేతలు గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నాగారం సెరినిటిలో బోనాల పండుగ



పోతరాజు వేషధారణలో నాగారం సెరినిటి విద్యార్థులు

**కీసర,జులై15,ప్రభాతవార్తః**
నాగారం సెరినిటిలో బోనాల పండుగ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు పోతరాజు వేషం వేయడంతో చూసిన వారు అలరించిపోయారు.ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి,ప్రిన్సిపల్ వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన వీర్లలపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 15,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ధర్మ్యతాండ సర్పంచ్ ఉమ్లి శుక్రవారం మృతి చెందింది. శనివారం అత్యక్రియలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఉమ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమ్మితం రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, గాలిగూడ సర్పంచ్ పాలమురు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ జితెందర్‌రెడ్డి, నాయకులు పురుశోత్తంరెడ్డి, మల్లెష్, చందునాయక్, రాజు, సలీం, గోబ్ర్యానాయక్ తదితరులు ఉన్నారు.

## కీసర పుడమి విద్యార్థులుకు పోలీస్‌స్టేషన్‌పై అవగాహన



కీసర పుడమి విద్యార్థులకు స్త్రీ సంక్షేమ శాఖపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

**కీసర,జులై15,ప్రభాతవార్తః**
కీసర పుడమి విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌పై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ స్త్రీ సంక్షేమ శాఖపై అవగాహన కల్పించారు.పోలీస్‌స్టేషన్‌లో ఉండే గన్‌లు ఎలా వాడాలి,అందులో ఎంత గ్యాస్ నింపాలి,అందులో ఎన్ని బుల్లెట్‌లు వేయాలి అనేదానిపై అవగాహన కల్పించారు.స్టేషన్‌లో విద్యార్థులకు సెల్‌ల గురించి వివరించారు.విద్యార్థులు ఉపాధ్యాయులతో ఎలా ఉండాలి,తల్లిదండ్రులతో ఎలా మెలగాలి అని వివరించారు.2వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు.పుడమి పాఠశాల విద్యార్థులు చెప్పినవన్ని చాలా శ్రద్ధగా విన్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పుడమి విద్యార్థులు దీపిక,శిరీష,వసంత,సరిత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల శారీరక ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలి



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ దామోదర్

**మొయినాబాద్, జూలై 15 ప్రభాతవార్త:**
పిల్లల్లో శారీరక ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పకుండా వేయాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ దామోదర్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన సదస్సు మొయినాబాద్ మండలం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, డిపార్టుమెంట్ అధికారులతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయస్సు నుంచి 19 మధ్య ఉన్న బాల బాలికలకు అందరికి కూడా తప్పకుండా ఈ నెల 20వ తేదీన నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని మినహాయించి మిగతా వారికి భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు వేయాలని తెలిపారు. ఎవరైనా ఆ రోజు పాఠశాలకు హాజరు కాకపోతే తర్వాత రోజు వారికి మాత్రలు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అంతా సహకరించి ఈ మాత్రలు వేయాలని, వారి ఆరోగ్య, మానసిక ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ వాణి, సంతోషం, బలరాం, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సిఐని కలిసిన కాంగ్రెస్ నేతలు



నూతన సిఐ ఏ.వి.రంగాను కలిసిన సురంగల్ కాంగ్రెస్ నాయకులు

**మొయినాబాద్, జూలై 15 ప్రభాతవార్త:**
మొయినాబాద్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ఏవి రంగాను సురంగల్ కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు విదుదల మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. సిఐని కలిసి శాలువా కప్పి సన్మానించారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన రంగాను తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని మహేందర్‌రెడ్డి అన్నారు. సిఐ మాట్లాడుతూ తాను ఎక్కడ పని చేసినా ప్రజా సేవ చేయడంలో ముందుంటానని, అవకతవకలకు పాల్పడనని, రాగద్వేషాలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగని ఎట్టయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యుడు సురంగల్ నరసింహగౌడ్, మైసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్

**శంకర్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త:**
విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా చేసుకుని ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్ పేర్కొన్నారు. శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలిక)లో శనివారం ఆయన రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాష్‌గుప్తా, బలవంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ సమీ ఉద్దీన్, రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరం

**-75 మంది వికలాంగుల దరఖాస్తుల స్వీకరణ**



బస్‌పాస్‌ల ధరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్‌టిసి అధికారులు

**యాచారం, జూలై 15 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శనివారం ఆర్టీసి అధికారులు వికలాంగుల బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 75 మంది వికలాంగులు తమ ధరఖాస్తులను అందజేసినట్లు ఆర్టీసి అధికారులు శ్రీరాములు, బాల మల్లేష్‌లు తెలిపారు. ఇట్టి బస్ పాస్‌లను మూడు రోజుల్లో అందజేస్తామని తెలిపారు. ఇట్టి బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరానికి సహకరించిన బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డికి వికలాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 లక్షల బీమా చెక్కు పంపిణీ

**యాచారం, జూలై 15 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మల్కీజ్‌గూడ గ్రామానికి చెందిన జోగు రవి అనారోగ్య సమస్యలతో గత రెండు నెలల క్రితం మృతి చెందాడు. రవి ఏడాదికి రూ. 436 ప్రీమియం లైఫ్‌తో ఇనూ స్యూరెన్స్ భీమాను మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తీసుకున్నారు. ఈ క్రమంలో జోగు రవి భార్య అయిన నాగమణికి రూ. 2 లక్షల భీమా చెక్కును బ్యాంకు తరపున శనివారం బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఉన్నటువంటి భీమా పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు కల్పిస్తున్న పలు భీమా పథకాలను గురించి ఆయన వివరించారు.



నాగమణికి భీమా చెక్కును అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ కళ్యాణ్

## కిషన్‌గూడ-ఉట్‌పల్లి గ్రామాల మధ్యన బిటి రోడ్డు నిర్మాణం

### -పనులను పరిశీలించిన సుష్మామహేందర్ రెడ్డి



**శంషాబాద్ జూలై15,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కిషన్ గూడ నుండి ఉట్‌పల్లి వెళ్లే రహదారిని 30 లక్షల రూపాయల వ్యయంతో పునర్నిర్మిస్తున్నారు.టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా నిర్మిస్తున్న రహదారి పనులను స్థానిక కౌన్సిలర్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్,కొండ ప్రవీణ్ గౌడ్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,శనివారం పరిశీలించారు.ప్రతి రోజు వేలాదిమంది తిరిగే రహదారి అడుగడుగునా గుంతలు పడి అధ్వానంగా మారడంతో ఇద్దరు కౌన్సిర్ల కోరిక మేరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆమె తెలిపారు.బిటి రోడ్డు పనులను చేపట్టి పూర్తి చేస్తున్నందుకు కౌన్సిలర్లు కొండ ప్రవీణ్ గౌడ్, లావణ్య శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి,అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్,స్థానిక నాయకులు దొడ్డ పెంటయ్య,కొండ దర్శన్ గౌడ్, సుధాకర్ గౌడ్,రాచమల్ల సురేష్ కుమార్,రాజు రాము, ప్రసాద్,కొండ శంకర్,నాగరాజ్ బాబు,నందు, నరేందర్, నవీన్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన రైతులు బీమా చేసుకోవాలి



దరఖాస్తు ఫారాలను అందిస్తున్న ఎఈఓ శైలజ

**బొంరాస్‌పేట్,జూలై15,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి గ్రామంలో మాజీ వైస్ ఎంపిపి నారాయణరెడ్డి అధ్వర్యంలో రైతుభీమా దరఖాస్తు ఫారాలను రైతులకు అందించారు.దుద్యాల్ క్లస్టర్ పరిధిలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా పథకం కోసం జూన్ 18 వరకు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎఈఓ మొహినోద్దీన్ అన్నారు.18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారు మాత్రమే అర్హులు అని తెలిపారు.రైతులు దరఖాస్తు కొరకు దరఖాస్తు ఫారం,పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకోని సంబంధిత ఎఈఓలను సంప్రదించాలని అన్నారు.అనంతరం రైతుభీమా దరఖాస్తు ఫారాలను రైతులకు అందించారు.ఎఈఓ శైలజ,అంజిలయ్య, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

### -టిఎస్‌సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్



పెద్దేముల్‌లో వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షుడు

**పెద్దేముల్, జులై 15, ప్రభాతవార్త:**
సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టిఎస్‌సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు పట్లొల్ల అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులతో కలిసి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 29న వికారాబాద్ జిల్లాలో తలపెట్టిన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. రాజస్థాన్,పంజాబ్, హిమచల్‌ప్రదేశ్, చత్తీస్‌గడ్, జార్ఖండ్ రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునురుద్దరించారని గుర్తుచేశారు. అందుకు మన తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ పునురుద్దరణకు ఆగస్టు 12న చలో హైద్రాబాద్ నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. పాత పెన్షన్ పోరాటంలో వికారాబాద్ జిల్లాలో 4700 మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం మల్లమ్మ, ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 17న గురుకుల ఉపాధ్యాయుల నిరసన దీక్షలు : టీఎస్‌యూటీఎఫ్

**షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నా శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా ఆ ఉపాధ్యాయులను శ్రమను ప్రభుత్వం దోపిడికి గురి చేస్తుందని, ఉపాధ్యాయులపై భోధనేతన పనుల భారం తగ్గించాలని, అన్ని సొసైటీలను ఏకరూప పరిపాలన అమలు చేయాలని అదేవిధంగా టీఎస్ఆర్ఈఐఎస్, ఎంజెపిటీబీసీడబ్ల్యుఆర్ఈఈ విద్యాసంస్థల్లో బోధన సమయాన్ని మిగితా వాటిలో సమయాన్ని మార్చాలని, బదిలీలు పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 17న నిరసన దీక్షలు చేపట్టడం జరుగుతుందని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం షాద్‌నగర్‌లోని కమ్మదనం గురుకుల పాఠశాల, నాగులపల్లి మైనార్టీ గురుకుల, షాబాద్ గురుకులాలను సందర్శించి ముఖ్య సమావేశాలు నిర్వహించుకొని పలు అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... ఈనెల 17 న రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నంలో నిరసన దీక్షలు చేపడుతున్నామని ఈ దీక్షలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కార్యదర్శి నర్సింములు, షాబాద్ మండల యూటీఎఫ్ అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు.

# ఆడపిల్లల సంరక్షణకు అవగాహన కార్యక్రమాలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
చైల్డ్ లేబర్ అరికట్టుటా,హుమెన్ ట్రాఫికింగ్ అరికట్టుటా,ఆడపిల్లల సంరక్షణ కొరకు జిల్లాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.శనివారం వికారాబాద్ పట్టణంలో ఆడపిల్లల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడుతూ....జిల్లాలో మహిళలు, ఆడపిల్లల,చైల్డ్‌లేబర్ నిర్మూలచే లక్ష్యంగా వివిధ రకాల టీంలు ఏర్పాటు చేసి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా చైల్డ్ లేబర్‌ను అరికట్టుటా కొరకు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్,ఆపరేషన్ స్మైల్ లాంటి కార్యక్రమాలు నిరంతరం చేసి జిల్లాలో చైల్డ్ లేబర్‌ను అరికట్టడం జరుగుతుందని,ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహించి 118 మంది పిల్లలను కాపాడి,పిల్లలను పనిలో ఉంచుకున్న వారిపై 15 కేసులు నమోదు చేయడం జరిగింది.ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించి ఈ సంవత్సరం 58 మంది పిల్లలను కాపాడి పిల్లలను పనిలో ఉంచుకున్న వారిపైన 2 కేసులు నమోదు చేయడం జరిగిందని ఆడపిల్లల సంరక్షణ కొరకు జిల్లాలో షీం టీం భరోసా కేంద్ర ఎహెచ్‌టియు టీంలు నిరంతరం జిల్లాలో పని చేస్తున్నాయి.ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఎహెచ్‌టియు టీం ద్వారా 106 అవర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మరియు ప్రతి రోజు షీ టిం ద్వారా సబ్ డివిజన్‌ల వారీగా అన్ని పోలీస్ స్టేషన్‌లలోని రైల్వే స్టేషన్‌లు,బస్ స్టేషన్‌లో కాలేజీలలో షీ టీంల ద్వారా కళాబృందాల ద్వారా భరోసా కేంద్రాల ద్వారా ఆడపిల్లలో అవగాహన కల్పించడం జరుగుతుందని దయచేసి జిల్లా ప్రజలు తమ పిల్లలకు గుడ్ టచ్,బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని ఎక్కడైనా చైల్డ్ లేబర్ కనబడితే పోలీస్ అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



ఆడిపిల్లల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# చిన్నపటినుండే పుస్తకపఠనం అలవర్చుకోవాలి

### -జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంటకరమణారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంటకరమణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 15, ప్రభాతవార్త:**
విద్యార్థి దశనుండే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం అలవరుచుకోవాలని జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంటకరమణారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన పడమటి అన్వితారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం స్టడీ కార్నర్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు.విద్యార్థులు ప్రతీ రోజు గ్రంథాలయ తరగతికి హాజరయ్యే విదంగా ఉపాద్యాయులు ప్రత్యేక చొరువ తీసుకుంటున్నారన్నారు.మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మారుతున్నాయన్నారు.పర్వతారోహురాలు పడమటి అన్విత రెడ్డి మాట్లాడుతూ... అమ్మాయిలు ఏ రంగంలో కూడ అబ్బాయిలకు తోసిపోరని ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకేయాలని సూచించారు.బీద రైతు కుటుంబానికి చెందిన తాను పర్వతారోహణను ఇష్టంగా చేపట్టి ఎవరెస్ట్ పర్వతంపై భారత దేశ జెండాను ఏగురవేసానని తెలంగాణఖ్యాతిని చాటినందుకు సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని చెప్పారు.కార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు జాన్సి,విద్యాకమిటీ చైర్‌పర్సెన్ మస్రత్‌జహ,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రాణాలను గడ్డి పోచలా చూస్తున్నారు

### -విలేఖర్ల సమావేశంలో ఆవేదన వెళ్లగక్కిన సర్పంచ్

**నందిగామ జూలై15,ప్రభాతవార్త :**
పీల్చేగాలి...తినే తిండి...తాగేనీళ్లు అన్ని కలుషితమయే మెమేంట్ల బ్రతికాలి, మమ్మల్ని పట్టించుకునే దిక్కేకరువైందని నందిగామ మండలం మేకగూడ సర్పంచ్ సి.పాండు రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం నందిగామ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.పరిశ్రమల ఏర్పాటును మేం స్వాగతిస్తామని కాని కొన్ని పరిశ్రమల యజమానులు పరిశ్రమలను స్థాపించే ముందు ప్రజలకు,రైతులకు,పక్షుజంతు జాలానికి ఎలాంటి హాని కల్గకుండా జాగ్రత్త పడ్తామని,కాలుష్య నియంత్రణ పరికరాలను అమర్చుకుంటామని హామీలిచ్చి తీరా పరిశ్రమలను స్థాపించిన అనంతరం ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా కాలుష్యం విడుదల చేస్తూ మా బతుకులతో ఆటలాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మేకగూడ చుట్టురా ఉన్న పరిశ్రములు విడుదల చేసే రసాయనిక జల,వాయు కాలుష్యంతో కీళ్ల నోప్పులు, వెన్ను నోప్పులు,చర్మవ్యాధులు మతి మరుపు వంటి విషనాగులా కాటెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే ఎంతో మందిరైతుల పాడి ఆవులు,మూగజీవాలు మృత్యువాత పడ్డాయని సుమారు 55 మంది రైతులు తహసీల్దారు మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు న్యాయం కోసం మొర పెట్టుకున్న ఫలితం కానరాక హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు.కొందరు భూకాసురులు మేకగూడ నుండి కోయిలాబాయి తండా వెళ్లే నక్షబాట సైతం మాయం చేసినట్లు ఆరోపించారు.కాలుష్య కోరల్లో కోట్టుమిట్టాడుతున్న మేకగూడతో పాటు చుట్టురా ఉన్న గూడెంలను కాపాడాలని జిల్లా ఉన్నతాధికారులను పోల్యూషన్ కంట్రోల్ బోర్డు, గ్రీన్ కోర్ ట్రిబునల్ అధికారులను మొరపెట్టుకుంటూ విలేకర్ల ముందు గోడు వినిపించారు.ఈ విలేఖర్ల సమావేశంలో మేకగూడ మంగలి మల్లేష్ ఉన్నారు.



నందిగామలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి

# ఎమ్మెల్యే అనుచరులు కార్యకర్తలే ఇసుక దొంగలు

**- అనుమతుల పేరుతో ఇసుక దోపిడి**
**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు రెవెన్యూ అధికారులు**
**- అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా : టిడిపి నేత శ్రీనివాస్**



అక్రమార్కులకు హెచ్చరిస్తున్న తహసీల్దార్

**బషీరాబాద్,జూలై 15,ప్రభాతవార్త:**
తాండూర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన అక్రమ ఇసుక తరలించటంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అనుచరులు, కార్యకర్తలే ముందున్నారని టిడిపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్ అన్నారు.బషీరాబాద్ మండల పరిధిలోని నవాంద్గి వాగు నుండి శనివారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పక్క సమాచారంతో శ్రీనివాస్,ఎడ్ల సురేష్ వాగుకు చేరుకొని అనుమతులు లేని ట్రాక్టర్‌లను పట్టుకుని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటస్వామి కి అప్పగించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.అనంతరం టిడిపి నేత శ్రీనివాస్ మట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలంలో ఏతేచ్చగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని దీనిపై తహసీల్దార్ కు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు.ఒకటి,రెండు ట్రాక్టర్‌లకు అనుమతులు తీసుకున్న అక్రమార్కులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా ఇసుక తరలిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని అన్నారు.మండలంలో ఎక్కడ చూసినా అక్రమ ఇసుక నిల్వలు పెరిగిపోయాయని అధికారుల తీరుపై మండిపడ్డారు.అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని టిడిపి నేత అధికారుల తీరుపై మండిపడ్డారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోకపోతే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని మీడియా ముందు తెలిపారు.

## నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానంతో విప్లవాత్మక మార్పులు సాధ్యం

### - బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి



ప్రవేటు విద్యసంస్థల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :** దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానంతో విప్లవాత్మక మార్పు రాబోతుందని బీజేపీ సీనియర్ నాయకుడు, శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శనివారం షాద్‌నగర్ పట్టణంలో సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత 9 సంవత్సరాలుగా దేశానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సుపరిపాలన అందజేస్తున్నారని ఆయన కొనియాడారు. విద్యారంగంలో ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ఒక విప్లవాత్మక మార్పు తీసుకు రాబోతుందని, ఇప్పటికే దేశవ్యాప్తంగా ఈ మార్పులకు అనుగుణంగా అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలు మార్పులు చేస్తూ 2030 వరకు దేశవ్యాప్తంగా కూడా నూతన విద్యావిధానాన్ని అమలుపరచాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. నూతన విద్యావిధానంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలల్లో మళ్లీ మోడీకే పట్టం కట్టాలని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాడితే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశీకృష్ణ, మల్చరం మురళీ, మఠం రిషికేష్, శ్రీనివాస్‌చారి, పల్లె హనుమంత్, శ్రీశైలం, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చల్లంగా చూడు తల్లి...

### - షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సాయిబాబ కాలనీలో కొలువైన పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన బోనాల పండగకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు దైవ చింతన అలవార్చుకోవాలని అప్పుడే మానసిక ప్రశాంతత వస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రమంతటా వర్షాలు సమృద్ధిగా పడి రైతన్నలు ఆర్థికంగా ఎదగాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి శివ, మాధవరెడ్డి, చంద్రయ్య, అమర్నాద్‌రెడ్డి, కిరణ్, జగన్, శ్రీశైలం, విక్రమ్, రాంబాబు, సాయిప్రసాద్, బలరాజ్, గణేష్, రెహ్మాన్ పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, తదితరులు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 15, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) ప్రతిమ సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిశ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా కొనసాగిన ప్రతీక్ జైన్‌ను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో మెదక్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా కొనసాగిన ప్రతిమా సింగ్‌ను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఇక్కడికి చేరుకొని బాధ్యతలు స్వీకరించారు.

## రైతువేదికలో ఎరువులు విత్తనాల పంపిణీని పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి



రికార్డులను పరిశీలిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

**కొడంగల్‌జూన్15,ప్రభాతవార్త :** కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామ రైతువేదిక వ్యవసాయ న్యాయ సహాయాన్ని శనివారం చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి బి శ్రీరామ్ ఆకస్మికంగాసందర్శించారు.రైతులకు విత్తనాలు,ఎరువులు పంపిణీ సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రైతు హక్కు చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు.రైతులసమస్యలను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పంట,స్టాక్ మీటింగ్,రైతుల రిజిస్టర్లు పరిశీలించి నవీకరణ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పర్సాపూర్ గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజాద్,రైతులు,వ్యవసాయ అధికారులు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### -సిఐటీయు నాయకులు బుస్స చంద్రయ్య



సమ్మెలో పాల్గోన్న కార్మికులు

**కొడంగల్,జూలై15,ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరుకుంది.కొడంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం దగ్గర కొడంగల్,బొంరాస్‌పేట్,దుద్యాల్,దౌల్తాబాద్ మండలాలకు చెందిన కార్మికులతో కలిసి సిఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య సమ్మెలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రంను పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజాద్,కొడంగల్ మాజీ సర్పంచ్ రమేష్‌బాబుకు అందజేశారు.గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతోపాటు ప్రభుత్వం నిధులు కెటాయించి వేతనాలు చెల్లించాలని వారు కోరారు.కారోబార్,బిల్‌కలెక్టర్లనుసహాయకార్యదర్శులుగా నియామించాలన్నారు.జీఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింలు,సాయిలు,మల్లేష్ యాదవ్, కార్యదర్శులు సుభాన్,గౌస్,నర్సింహులు,కార్మికులు పాల్గోన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి రిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న సీఐ రాములు

**కొడంగల్, జులై 15 ప్రభాతవార్తః**
గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాములు తెలిపారు. కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి చెక్‌పోస్టు దగ్గర శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తాండూర్‌కు చెందిన మహిబూబ్ కర్నాటక రాష్ట్రం చందపూర్ నుంచి కొడంగల్ వైపు వస్తుండగా ఆటోలో 650 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ దాదాపు రూ.6వేలు ఉంటుందని సీఐ తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. గంజాయిని తరలిస్తున్న మహిబూబ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

### తమ్మలోనిగూడలో బిఆర్ఎస్ గ్రామశాఖ సన్నాహక సమావేశం

**యాచారం, జూలై 15 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో శనివారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గొరిగే ఐలయ్య, గ్రామ సర్పంచ్ కలే సంతోష మల్లేష్‌ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ రైతు బంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, మొద్దు వెంకటరెడ్డిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరోసారి గులాబి జెండా ఎగురవేసి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మేడ్చల్‌లోని ఎన్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**మేడ్చల్, జులై 15. ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ ఎస్ఐ మురళీధర్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఎన్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు, క్రిప్టో కరెన్సీ, నిషేదిత యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయడం, అస్లీల విడియోలతో ఫోన్ సంబాషన, లాట్రీ, క్యూఆర్ కోడ్‌తో ఇతర సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలని సూచించారు. అంతే కాకుండ విద్యార్థులు డ్రైవింగ్ లైసన్ లేకుండా వాహనాలు నడుపరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లరాదని అదే విదంగా అదిక వేగంతో వాహనాలు నడుపకూడదని తెలిపాడు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.